



సాయంత్రం ఆరు దాకా ప ధ్యానంగా ఆఫీసులో కూచుని ఏదో ాత ఫైల్సు తెగ్గొట్టేస్తూ ఆనందం పొందుతూ వుంటే ఎవరోవచ్చి అడిగారు; ఫలానా సినిమా చూసేరా, ఇవాళ ఆఖర్రోజు సుమండీ అని. అప్పుడు జ్ఞాపకం వచ్చింది; ఊళ్ళో ఒక ప్రెసిడెంట్ ఎవార్డ్ సినిమా ఆ ంతోందని. వెంటనే విశాలికి, సరాసరి ఫలా ా సినిమా హాలు దగ్గర కొచ్చెయ్యమని కబ ుచేసేను. టిఫిన్ తిని హాలు దగ్గరకెళ్ళేసరి నాకన్నా ముందుగానే ఆవిడగారు అక్కడ రి చేటంత మొహంతో, నూరు వాట్ల బల్బు వెలిగే కళ్ళతో, విశాల హాసంతో నను ఆహ్వానిస్తోంది. అంత కులాసాకి కారణ మేమిటో అడిగెయ్యా లనిపించింది. అడి స్తే 'ఆఁ, యేంలేదు లెండి." అనేసి ా మూలుగా తయారయి పోతుందేమోనని యంవేసి ఆమెని చిన్నబుచ్చు ండానే కుశ ప్రశ్న లేసి కాలం గడిపేశాను. ఆ ప్రస న్న వదనం పదేపదే చూడబుద్దేసింది. నలుగ ళ్లో ఉండి పోయామే. ప్రశంసించి మన్నిం అవకాశం జారి పోతోందే అని దిగుల ింది.

మత్తు వదిలిం తరవాత తె ింది; ఈ వదనంలో పచ్చదనం అదనంగ ా డాని క్కారణం కొత్తకొత్త నగలేవో మెళ్ళో మెరవడమే నని. మెళ్ళోనేకాద చేతుల కీమా. మెడలో వెడల్పాటి జా మొగ్గల వెళ్లేపే కాక, చేతులు రెండింటికీ రెండేసి జతల గాజులు పెట్టుకొచ్చింది. ఎ రివో !...

భమిడిపాటి
రామగోపాలం

ఎంత చెప్పినా ఈ భారతస్త్రీలకి ఎరువు నగలు పెట్టుకోవడం, ఎరువు చీరలు కట్టుకోవడం, ఈ అలవాట్లు తప్పవు కాబోలు!.. భారతస్త్రీ సంస్కృతిలో యివి ప్రత్యేక లక్షణాలుగా మిగిలిపోతాయి....ఏది ఏమైనా ఎరువునగలు పెట్టుకుని అంతగా ఎంత మొహం చేసుకోవడం అనవసరం అనిపించింది.

సినిమా చూసేం. ఇంటికొచ్చేం. భోజనాలు కూడా కులాసాగా కబుర్లు చెప్పుకుంటూనే చేసేం. అయినా ఈ ఎరువు నగలు ఎందుకు తెచ్చేవు, ఎవరివి; ఎరువు నగల్తో అంత ఆనందం యెలా పొందగలుగుతున్నావు — ఇలాంటి ప్రశ్నలు నేను వెయ్యలేదు. ఆవిడ తనంతట తాను ఈ విషయం ఎత్తకపోగా, అవి తన శరీరం మీద ఉన్నాయన్న చైతన్యం వల్ల ఈ ఆనందం అనే విషయం చూపుల్లో కూడా సూచితం కకుండా గడుసుగా జాగ్రత్తగా కాలం గడిపేసింది; కాని చివరికి ఓడిపోయింది.

వెనకటికి ఓ బంగారమ్మగారు రవ్వల ఉంగరం చేయించుకొని, మధ్యాన్న పూట కబుర్లకొచ్చిన అమ్మలక్కలు పులుసులూ కూరలూ సినిమాలూ పంపుదగ్గిర తగాదాలూ మాట్లాడేసుకుంటూ ఉంగరం విషయం ఎవ్వరూ అడక్కపోతే, అబ్బ! ఉక్కపోస్తోంది; కాసేపు ఈ రవ్వల ఉంగరం తీసేస్తా నందిట. అలాగే, మా విశాలి రాత్రి పడుకోబోయేటప్పుడు; "ఇవితీసి పెట్లె దాచి తాళం వెయ్యండి; ఆరుబైట పడుకుంటాం కూడాను; ఎందుకేనా మంచిది!" అని అవన్నీ నాకిచ్చింది. అప్పుడేనా నేను 'ఎవరివి?' అనీ 'ఎందుకు తెచ్చేవనీ, 'ఎరువు బరువుతో సరదాలు తీర్తాయా' అనీ అడుగుతానని కాబోలు. నాకు తెలుసు: "అవును; మీరు చెప్పింది నిజం; ఎరువు తెస్తే సరదా తీరదు; కనక మీరే కరువుతీరా చేయించండి" అంటుందని. అందుకని మాట్లాడకుండా వాటిని పెట్లో పెట్టేసి, తాళం వేసొచ్చి నామంచం దగ్గిర కెళ్ళిపోతున్నాను.

"ఏమండీ —" అన్నది విశాల గోముగా.

వెనక్కి తిరిగాను; తనే నా దగ్గరిగా వొచ్చింది.

"బాగులేవాండీ, నెక్లెసూ అవీ?"

"ఎవరివి?"

"ఎవరివో — బాగున్నాయో లేవో చెప్పమంటే!"

"ఎవరి వస్తువులమీదో మన నభిప్రాయాలు చెప్పడం అంత మంచిది కాదేమో"

"వాళ్ళకి చెప్పొద్దులెండి. ఏదో మన్లో మన మాట!

"నువ్వు వాళ్ళతో చెప్పవని హామీ ఏమిటో?"

"చెబుతా! ఇంతట్లో మించిపోయిందేమీ లేదు."

"సుందరమ్మగారివేనా?" అని అవతలి వాటా వేపు చూపించేను. తల నిండుగా ఆడించింది విశాల, "ఆ ఉన్న నగలు చాలవుటే ఆవిడకి ఇంకా ఎన్ని మోస్తుందేమిటి?"

"అయ్యో పాపం, ఆవిడ అదృష్టవంతురాలా. ఎలా వున్నాయో చెప్పండీ అంటే యీ కామెంట్లెందుకు?"

"బరువుగానే ఉన్నాయి. సేల్సుటాక్సు ఆఫీస్‌లోగా, ఆయన కుద్యోగం!"

"పోనీలెండి పాపం! ఏదో ఒక ఆఫీస్, అందరికీ మీ డిపార్టుమెంట్లోనే కావాలంటే వీలవుతుందా"

"ఇహ అయినట్టేనా?" అని కదలబోయాను. చెయ్యి పట్టుకు ఆపింది.

"అదిగాదండీ. ఆ నెక్లెసూ, నాలుగు జతల గాజులూ అన్నీ కలిపి నాలుగువందల యెనభై అట."

"మంచి బంగారమేనా?"

"మరీ బావుందండీ. పట్టుకుని చూసినా తెలియలేదేమిటి? అచ్చం ఇరవై రెండు కేరట్ల బంగారమేనూ!"

"ఈ ఊళ్ళోనే చేయించేరా?"

"ఆఁ!"

"చేసిన వాడెవరో!"

"పనితనం బావుంది కదండీ. ఎవరో వీరభద్రమట. సినిమాహాల్ దగ్గిరెక్కడోట"

"రిపోర్టు చేస్తానని చెప్పు మీ సుందరమ్మగారికి. తెలిసిందా! ఈయనా ఆయనా కూడా గవర్నమెంటుకి అతిథులుగా వెళ్ళిపోతారు. దేశంలో బంగారం నిలవ లెంతున్నాయో తెలీక గవర్నమెంటు చస్తూవుంటే, గవర్నమెంటు ఉద్యోగి అయి ఉండి కూడా పెళ్ళానికి ఇరవై రెండు కేరట్ల బంగారంతో నగలు చేయిస్తాడా! చేసినవాడు ఏదో భుక్తి గడవక కూలికి కక్కుర్తి పడ్డాడే అనుకో! చదువుకున్నవాడు గదా; ఈయన బుద్ధేమైందిట?" కోప్పడ్డాను.

"సరేలెండి —" బుంగమూతి పెట్టింది విశాలి "మిమ్మల్ని కొనమంటా నేమో అని ముందర కాళ్ళకి బందాలు వేస్తున్నారు...."

"నే నేం కొనవని చెప్పలేదే! పద్నాలుగు కేరట్లవి కావాలంటే యిప్పుడు నేను రెడీ —"

"చాల్లెండి, నిర్వాకం! ఎంతసేపూ పద్నాలుగు కారట్లు వస్తువులూ నలభయ్యారెంబరు నూలు చీరలూ అంటూ కూచుంటారు...."

ఒక్కసారిగా ఆవేశం వచ్చింది. దేశం ఆర్థిక పరిస్థితీ, గోల్డు స్టాండర్డు. రిజర్వు బ్యాంకికీ బంగారపు నిలవలకి ఉండే అనుబంధం — ఈ విషయాలమీద ఉపన్యాసం యివ్వాలని. కాని అప్పటికే రాత్రయిపోయినది. తీక్షణంగా విశాలి కళ్ళల్లోకి చూసేసి గట్టిగా ఊపిరి పీల్చేశాను. దాంతో నా అయిష్టం వ్యక్తమైపోతుంద దనుకొని.

కాని విశాలి మళ్ళా నెమ్మదిగా, గోముగా గొంతు మార్చుకుని అంది. "అంత డబ్బూ ఒక్కసారే యిచ్చే అక్కర్లేదుటండీ. మొదట నూరో నూట యాభయ్యో ఇచ్చి ఆ తరవాత నెలకింతా అని ఇవ్వొచ్చుట. అలా ఇచ్చేటట్టు ఏర్పాటు చేస్తానందండీ రుక్మిణమ్మగారు."

"ఓహో, ఇందులో ఈవిడగారు కూడా ఉందన్నమాట. హుఁ! .... పిచ్చి పిచ్చి వేషాలు మానేసి, తెచ్చినవి తెచ్చినట్టిచ్చేయ్ ఎరువు సొమ్ము బరువు చేటు —" అనేసి గబగబా వెళ్ళాను

రుక్మిణమ్మ గారని, మా యింటావిడ — అదే, మా యింటిగలావిడే అనుకోండి — పంథొమ్మిది వందల ముప్ఫయిరెండులో

అనగా ఆవిడకి పన్నెండేళ్ళప్పుడు పెళ్ళయింది; మరుసటేడే, అనగా ఆవిడకి పదమూడేళ్ళప్పుడే, ఆయన పోయారట. అప్పట్నుంచీ ఆవిడ తను ఓ గదిలో ఉండి, మిగతా యింటిని రెండు వాటాలు చేసి అద్దెకిచ్చి కాలక్షేపం చేస్తూంది. పెనిమిటి పోయినాక కొద్దిగా చదువుకొని పంతులమ్మైందట. ఆవిడకి మా విశాలికీ అంత స్నేహం అయిపోవడం చూసి బదిలీ అయినప్పుడు క్షణమేనా ఆగకుండా వొచ్చి జాయిన్ కావలసొచ్చింది. సరే. సత్రంలోనైనా దిగుదాంలే అని, ఏకాఏకీ సతీమణితో సామానుతో సహా వొచ్చేశాను. ఆటుపరెల్లో ఆవిడా మేమూ వో కంపార్ట్‌మెంట్లో యెక్కాం. అంతే యిహా ప్రశ్నా లేదు, సన్యసమూ లేదు. "ఏ ఊరికి బదిలీ ఐ వొస్తున్నారా అమ్మడూ" అని ఆవిడ ముచ్చట పడడమూ;

"ఇల్లేనా చూసుగోకుండా వొస్తున్నామండీ" అని యీవిడ దిగులు పడ్డమూ.

"చూసుకోకపోతే యేంలే అమ్మా, మా యింట్లోనే వో వాటా ఖాళీగావుందమ్మా" అని ఆవిడ అర్ధోక్తిలో ఆగడమూ,

దాం తరవాత యీవిడ అర్ధస్వీకృతంగా నావేపు ఓసారి చూడ్డంతప్ప వేరే యేం అనకపోవడం.

ఆవిడ గడుసుగా నవ్వేసి "మీలాంటి వాళ్ళిళ్ళలో మీరుండరు గాబోల్లెండి" అని తను నొచ్చుకున్నట్టు తెలియకుండా యీవిణ్ణి మెల్లిగా నొప్పించడం.

అంతలో యీవిడ యిదైపోయి, "అయ్యో ఎంతమాటన్నారు! పెళ్ళైనే మీ యిల్లు చూసి గాని యింకెక్కడా అద్దెళ్ళకోసం వొగట్టా చెయ్యంలెండి" అని హామీ యివ్వడం.

అలా అలా, మేం స్టేషన్నించి సరాసరి వాళ్ళింటికే వెళ్ళి అక్కడే ఈ ఎనిమిది నెల్లబట్టీ సద్దుకుని వుండిపోవడం వరకూ వచ్చింది.

ఆ నాట్నించీ విశాలి; యిటు నా భార్యగా ఉండవలసిన బాధ్యతొకటి తననెత్తిమీంచు కుపీ కూడా, ఇటు ఆవిడ స్నేహంతో మత్తెక్కిపోయి వొక్కమాటలో చెప్పాలంటే, పిలిస్తే పలక్కుండా తయారైందను కోండి. ఆవిడతో బజార్లు షికార్లు చెలాయిస్తూంది. కూర్లెంచుకోడాల దగ్గిర మొదలెట్టి చీరలెంచుకోడాల దాకా వొచ్చింది. వంటలూ వార్పుల్లో సాయం చేసుకోడాల దగ్గిర్నించీ యక్స్‌పెరిమెంట్లు చేయించడం వరకూ నడిచింది. తలంట్లూ అవీ తటస్థపడ్డప్పుడు [illegible] పోసుకోడాల దగ్గిర్నించి ఆ తలుపు గొళ్ళెం బాత్రూమ్‌కి కాపలా వుండడాల వరకూ వెళ్ళి, వీపులు రుద్దుకోడాల దాకా సాగింది. ఆ బాత్‌రూమ్ నించి యీ పడగ్గది వరకూ బాతాఖానీలు నిరాటంకంగా నిరవధికంగా సాగుతాయి. పైగా యిల్లు చిన్నది గదూ (ఆమాటంటేనే, మా ఆవిడకోక్కపం ముంచుకొస్తుంది) ఎవరెక్కణ్ణించి మాట్లాడినా అందరికీ వినిపిస్తుంది. గోడలమించీ తడికెలమించీ మాట్లాడేసుకోవడం. అర్ధరాత్రయినా దీపాలార్పేసుకుని మంచాలమీద చేరినాకూడా చీకటి గదుల్లోంచి చిన్నమెత్తు విలువచెయ్యని చిన్న చిన్న విషయాలమీద చేట భారతాలు చెరిగిపోయ్యడం. విసుగు పుట్టుంది రెండు మూడు సార్లు "ఏమే ఈ యిల్లు చాలడంలేదే; ఎక్కడికైనా మారిపోదామే" అని నేను సూచిస్తే కూడా "ఎందుకు లెద్దురూ, చిన్న యిల్లయినా ఏదో సర్దుకుంటున్నాంగా" అని సద్దేసేది.

ఏం కూరలొండుకోడం అనే విషయం దగ్గిర్నించీ పక్క లెక్కడ వేసుకోడం అనే సమస్య వరకూ ఆవిడ సలహాలు ఇవ్వకా మానదు; ఈవిడ అడక్కా మానదు. అదేమి బంధమో, చిలకా గోరింకల్లాగ యిద్దరున్నప్పుడే ఒళ్ళు పచ్చగా యింత బంగారం పెట్టుకోవాలని-ఆనక నలుగురైదుగురు పుట్టాక చేయించుకుందాం అనుకుంటే మాత్రం అవుతుందా? అని మా విశాలిని ఆవిడే పురికొల్పింది. ఒకటి రెండుసార్లు నాతోనే అంది కూడాను.... బంగారం ఎలాగేనా కొనుక్కోవాలన్న ఈ పట్టుదల విశాలక్కలగడానికి కారణం ఈవిడ ప్రోద్బలమే! ఇలాంటి నగలు తనకి చేయించమని పీకలమీద కూచుంటుంది గాబోలు ఈవిడ.

చివరికి ఈవిడ మన సంసారంలో చీదర ప్రవేశపెట్టడానికి ఉద్యమించిందన్నమాట. ఎనిమిదేళ్ళయింది మాకు పెళ్ళయి. ఎప్పుడూ దేని విషయం కూడా మేం రెండు మాటలనుకోలేదు, అన్లేదు. చివరికి ఈవిడ ద్వారా ఈ రకం అనుభవాలు కూడా ప్రాప్తమౌతాయని స్ఫురించి భయం కలుగుతోంది.

ఇంకో యింట్లోకి మారిపోవాలి, తప్పదు.

విశాలి ఇంటికి తాళం వేసొచ్చి పక్కమంచంమీద పడుకుంది. అందరూ ఆరుబైట మంచా లేసుకున్నారు. నా కివతల పక్క మా కమర్షియల్ టాక్సాఫీసు రాక్షసుడు. ఆయన కవతల సుందరమ్మ అనే పేరుగల బంగారపు హిడింబి. ఆవిడ కవతల రెండు మంచాలమీద వాళ్ళ నలుగురు పిల్లలూ. నాకు రెండోవేపు మా విశాలి, అవతలగా మా యింటి గలావిడ, ఇంకా అవతల ఈ ఊళ్ళోనే రిక్షామీగా తిరుగుతున్న ఆవిడ పిన్తల్లి కొడుకూ. వాళ్ళందరూ మేం సినిమా నుంచొచ్చేలోగా ఒక నిద్ర తీసిన వాళ్ళే. మేం రావడం, భోజనాలు చెయ్యడం ఈ హడావుడికి మెలకువ లొచ్చేయి గాబోలు. మళ్ళా కబుర్లకి లంకించుకున్నారు. వరసగా తీవ్రంగా కాకపోయినా అప్పుడో మాటా అప్పుడో మాటగా అనుకుంటున్నారు. నేను వాళ్ళతో ఎక్కువగా మాట్లాడనని వాళ్ళ కందరికీ తెలుసు. అంచేత పలకరింత లేదు. విశాలి రాగానే వాళ్ళు సినిమా ఏమిటి ఎలా వుందన్న నెపంతో సంభాషణ ప్రారంభించి, నగలెల్లా ఉన్నాయన్నారు మీ ఆయన? అని అడిగేసి, మరి మీకు చేయించడం మాటేమన్నారు అని పంచాయితీ చేస్తారేమో, వాళ్ళతో ఎలా యుద్ధం చెయ్యడమని ఎప్పుడో చదివిన ఎకనామిక్స్ పాఠాలు గుర్తుతెచ్చుకుంటున్నాను.

ఏదో పనిమీద ఈ వూరొచ్చి మూడు రోజులుండి, అప్పుడే వెళిపోయాడు రాధాకృష్ణమూర్తి. వెళ్తూవెళ్తూ వాడాడిన మాటలు వింటూవుంటే నాకు విశాలిమీద చాలా కోపం వొచ్చింది. "ఒరే, హోటల్లో దిగితే యేడుస్తావని మీ యింటికొచ్చినందుకు మా బాగా చేసేవురా. ఈమా రొచ్చినప్పుడు హోటల్లోనే దిగునాన్లే. బుద్ధొచ్చింది" అన్నాడు. "ఇల్లు కొంచెం యిరుకే అనుకో; కాని మాకు సరిపోతుందిగదుట్రా" అని అప్రయత్నంగా విశాలిని సమర్థించేను. "పోరా! ఇల్లు మార్చాలని నీకున్నా ఆవిడ మార్చనిస్తుందేమిటి? నేనంతాచూసేన్లేరా!" అనేశాడు. మూడు రోజులూ వాడు సణుగుతూనే ఉన్నాడుగాని నేనట్టే పట్టించుకోలేదు.

హాయిగా మీమిద్దరం కలిసి విశాలతో వాదించి ఈ విషయంలో వో మంచి నిర్ణయానికి రాగలిగిన అవకాశం చేతులారా జారవిడిచేను. ఓ పూట మావా డేదో సణుగుతూ వుంటే విన్నట్టుంది. విశాల: అన్నగారు మాకీ యిల్లు చాలదని యిచ్చేస్తున్నట్టుంది. పెద్దలు చెప్పినట్టు ఆలిమక్కొటం యెలాగూ చెయ్యలేకపోయారు మీ ఫ్రెండు; అందుకని యిల్లు చిన్నది తీసుకున్నారెండి. అయినా పదిమంది వచ్చీ పోయీ సంసారం కాదుగదండీ ఏదో సర్దుకుపోతున్నాం" అని వో చిన్న దూషణ నిరోధక ఉపన్యాసం యిచ్చేసి, వాడిచేత "దానికేమందిలెండి. మీది బాగా ఎడ్జస్ట్ మెంటాలిటీ. మీ ప్రభావమే యిది" అనిపించుకొని, నా వేపు గర్వంగా చూసేసింది.

"విశాలా! నేను వేరే యిల్లు చూసుకుంటున్నాను. ఇంచక్కా నువ్వూ మీ రుక్మిణమ్మగారూ యిందులో చిలకా గోరింకల్లా కలకాలం కాపరం చెయ్యండి. ఇదే ఆశీర్వదిస్తున్నాను. నీకేమో, పుత్రపౌత్రాభివృద్ధిరస్తు; ఆవిడకేమో దీర్ఘ సుమంగళీభవ!"

"స్స్స్! ఊరుకోండి. ఆవిడ యింట్లోనే ఉంది కూడానూ. వినబడగల్దు!"

"వినబడితే? నాకేం, ఇంక్రిమెంటు స్టాప్ చేస్తుందా?"

"చాల్చాల్లెండి. ఏమిటా మాటలు? ఆవిణ్ణి పట్టుకొని దీర్ఘ సుమంగళీ అనొచ్చండీ మీరు? - పాపం, ఆవిడకి భగవంతుడు తిన్నగా చూసేదుకాదుగన ఆవిడ ఖర్మ అలా అయిపోయిందిగానీ—" అని ఆవిడ తరపున విశాలి ఏకంగా కంటతడి పెట్టుకోడానికే సిద్ధమైపోయింది.

మళ్ళీ ఆ రాత్రి తనే సంభాషణ ప్రారంభించింది.

"అన్నిటికీ ఇమ్ముగా వుంది. [illegible]మంచి ఈ యిల్లు. అద్దె తక్కువ. మీరే చెప్పండి; నెలకి యాభయ్యో, అరవయ్యోపోసి పెద్ద బంగళాలోకి వెళిపోతే మాత్రం డబ్బు దండుగ తప్ప ఏమేనావుందీ?.... ఇంతకూ మీకు జీవితంలో ఇంటద్దెగురించి వచ్చేది ఎంతన్నారూ, అయిదు రూపాయలు?.... మరి ఈ యిల్లు మీ కెందుకు నచ్చలేదో నాకు నిజంగా అర్థంగాదు."

ఎలాగో ఒకలాగ, ఈ యిల్లు నాకు నచ్చకపోవడం నా దురదృష్టమేనని నమ్మించాలని ఆమెచేసే ప్రయత్నం చూస్తే ఒళ్ళు మండింది. రాత్రయింది. నిద్దర వేళ కావస్తోంది. ఇప్పుడు తనేదంటే దానికి నేను తందాన తాన అంటాననీ, సుఖం, నిద్రా వాయిదా వెయ్యననీ కాబోలు తన ఉద్దేశం. చర్రున లేచాను. "ఛీఛీ! ఇల్లా యిది? జైలు నరకం!!"

"అవ్వవ్వ! అంతలేసి అరుపులెందుకండీ?"

"అరుస్తానా, అరిచి చూపిస్తానా? ఈ యింటినీ, ఇంటావిణ్ణీ నువ్వెందుకు వెనకేసుకు రావడం, అసలు! రాధాకృష్ణమూర్తి లాంటి ఫ్రెండు మనింటికొచ్చి అన్నిటికీ ఇబ్బంది పడిపోవడమా? కులాసాగా కూర్చుని కబుర్లు చెప్పుకోవాలంటే రోడ్డు నయం ఇంతకన్నా! విదపోవాలంటే ఆ తడికెల గదిలోనో, లేకపోతే ఈ సగం గోడ వున్న గదిలోనో! — పాపం, వాడికి బాత్ రూమూ లెట్రినూ శుభ్రంగా ఉంటేనేగాని తోచదు. వాడిదాకా యెందుకు, మనకే ఎంత చీదరగా వుంటోంది! - ఆ తడికెల గదిలో ఎలకలకీ, యిరుగు పొరుగువాళ్ళ కబుర్లకీ జడిసి ఈ గదిలో నీ మొహం నేనూ, నా మొహం నువ్వూ చూసుకుంటూ కూచోడం... బోరింగ్గా లేదూ?"

"ఇంటావిడ మంచిదండీ. అందరూ యిలా వుంటారా? సణగదు; అడ్డదిడ్డంగా మాట్లాడదు. ఆవిడ ఉద్యోగమేమిటో, ఆవిడేమిటో పాపం!"

"జానాను! నీ కసలు పిల్లలు జాస్తి. వాళ్ళందరూ ఆవిడ బంగళా అంతా పాడు చేస్తున్నారు అయినా ఆవిడగారు సణుక్కుండా, అనకుండా వున్నందుకు నువ్వావిణ్ణి మెచ్చుకోవదూ మరి? - ఇదుగో చెప్తున్నాను విను. రేపు మా ఆఫీసుకి సెలవు. పొద్దుటే కాఫీ తాగానే ఊళ్ళోకి బయల్దేరుతున్నాను నాలుగు వీధులూ తిరిగి ఖాళీగా ఉన్న యిళ్ళన్నీ చూసొస్తాను. మధ్యాన్నం నిన్ను తీసుకెళ్ళి చూపిస్తాను. నీకూ, నాకూ బావున్న యింట్లోకి ఎల్లుండి పొద్దున్న వెళిపోదాం. ఎల్లుండి అమావాస్య. వల్లకాదంటున్నావు గదూ; అమావాస్యగానీ, మహాశివరాత్రిగానీ ఎల్లుండి పొద్దున్న పదింటికి కొత్త యింటి కెళ్ళవలసిందేనూ. గుర్తుంచుకో - రేపు ప్రోగ్రాం - ఇళ్ళు చూడ్డానికి వెళుతున్నాం—"

విశాల నింపాదిగా "నేనేం చూడక్కర్లేదు" అంది.

"అంటే నేనే ఏదో యిల్లు చూసొచ్చేక, ప్రవేశించిన మర్నాట్నించీ ఈ యిల్లు నాకు నచ్చలేదండీ అని రోజూ పోరు పెడదామని గాబోలు నీ ఉద్దేశం. అదేం కుదర్దు." అన్నాను; యుద్ధానికి సిద్ధమైన వాళ్ళాగ.

"మనం ఈ ఇంట్లోంచి ఇంత వేగం మారిపోడానికి వీల్లేదండీ." అంది విశాల; నా ఆవేశం ఏమీ పంచుకోకుండా.

"ఏం, మూఢమి వుందా?" తీవ్రంగా అని, మంచంమీద వాలాను.

"మీరు అయిదు నిమిషాలు శాంతంగా ఉంటే నేను మాట్లాడతాను." అని విశాలి లేచింది బావిదగ్గర కెళ్ళింది. అనవసరంగా కాళ్ళూచేతులూ మొహం కడుక్కుంటోంది. కాలయాపన చెయ్యడానికని తెలుస్తూనే ఉంది. ఇంట్లోకొచ్చి అద్దందగ్గిర చేరి ముస్తాబు చేసుకోడం మొదలెట్టింది.

నేను నిశ్శబ్దంగా ఉండగలిగాను: కాని ఒక్కసారిగా 'శాంతం' రాలేదు. ఈ యింట్లో ఉండడానికి విశాలికి ఎందుకు పట్టుదలగా ఉండి ఉండవచ్చు? బహూశా సుందరమ్మగారూ రుక్మిణమ్మగారూ తనకి మంచి సహవాసస్తురాళ్ళుగా ఉండి వున్నారేమో. ఇరుగూ పొరుగునూ. ఆ దృష్టితో చూస్తే అవి చాలా అవసరమైనవే. అయితే చాలా స్వల్పమైన విలువ; అల్పమైన తాత్కాలికమైన అనుబంధం. ఏ యింటికి వెళ్ళినా ఈ మాత్రం స్నేహితురాళ్ళని సుళువుగా సంపాదించుకోవచ్చును. ఇంతకీ ఏమంత విదుషీమణులు, ఈ మహిళలు! ఒకావిడికి తన భర్తనీ అతని వుద్యోగాన్నీ చూసి గర్వం: రెండో ఆవిడకి తన భర్త లేకపోడం, తన ఉద్యోగం చూసి గర్వం కా

పోయి. నాకే అర్థంకావటం లేదా? ఒకే వేళ విశాలీ, వాళ్ళవీ అభిరుచులు సరివి ఐ స్నేహం ఐక్యంగా వుంటేమో! ఏమి అభిరుచులు! పురాణాలు మెచ్చుతారు. పౌరాణిక నాయకుల్లా సత్యకాలంగా ప్రవర్తించే వ్యక్తులు నచ్చరు. సాహసంతో సంసార పంథా తొక్కిన నవలల్లోని పాత్రలు చూసి ఆనందిస్తారు. పొరుగింటి అబ్బాయో, అమ్మాయో అలాటి పనేదైనా చేస్తే బుగ్గలు నొక్కుకుని చెవులు కొరుక్కుంటారు. సినిమాలు చూసి మెచ్చుతారు. అలా డ్రెస్ చేసుకున్న వాళ్ళనీ అలా మాట్లాడే వాళ్ళనీ చూసి మెటికలు విరుస్తారు.... ఇలాంటి నేలబారు అభిరుచులు కలిగిన వాళ్ళని ఒక్కదగ్గర కలిపి పెడ్తే సంఘర్షణ తలెత్తదు, ప్రతిఘటనకి అవకాశమే లేదు. పరస్పర ప్రశంసల వల్ల స్నేహాలు బలపడతాయి. ఈ సామాన్య సంసార నాయికలు ఒకర్నొకరు ప్రశంసించుకోడానికి వీళ్ళకున్న చరిత్రేమిటి? సమాజానికి వీళ్ళు చేసిన సేవేమిటి? భర్తలనీ, పిల్లలమీదా గొప్పలు చెప్పుకుంటారు. మా ఆయన ఇంత డబ్బు సంపాదిస్తున్నారంటే మా పిల్లలు అంతంత బుద్ధిమంతులని, మా ఆయన బంగారం కొన్నారంటే మా ఆయనే బంగారం అనీనూ.

"ఏమిటండీ ఆలోచిస్తున్నారు?" అంది విశాల, నా పక్కనొచ్చి పడుకొని.

"ఏం లేదు." నేనటు తిరగలేదు. మా యిద్దరి మధ్యా యెక్కువ ఖాళీ వుంది. అందుకని ఎడంను జరిగేను. "తల ఎ... యి పోయిం"దంటూ వొక దిండు తీసి యిద్దరి మధ్యా వేసేను.

"దిండు కాదు వెయ్యడం. కత్తి వెయ్యాలి. అప్పుడు భర్తృహరి చెప్పినంత గొప్పవారవుతారు మీరు." విశాలి ఎగతాళిగా నవ్వి, ఇంతసేపూ నావేపు తిరిగున్నదల్లా, అటు తిరిగిపోయింది.

కొంతసేపు నేను మాట్లాడలేదు.

"నామీద కోపం పోయిందాండీ?"

"నీమీద కోపం నాకెందుకూ!"

"ఊఁహూఁ!.... అంటే కోపం లేదన్నమాటే. అయినా మీరు కోపం లేకుండా న్నారు కనక, నే నడిగినదానికల్లా సమాధానాలు చెప్తారా... అంటే నే నడిగేవన్నీ మీరు చెప్పేవాళ్ళు అన్న దృష్టితో కాదనుకోండీ—" అనొక రకం గడుసుతనం; దబాయిస్తూనే, ప్రతిమాలుకుంటున్నట్టు స్వరం పోస్కుకోడం; మాటలూ అలాంటివే వుపయోగించడం.

"అడుగుదూ" అన్నాను. విసుక్కుంటున్నట్టు; కుతూహలం తెలియకుండా వుండడానికి.

"మనం ఈ యింటి కొచ్చి ఎన్నాళ్ళయిందండీ?"

"ఎనిమిదేళ్ళూ!"

"ఎ... యినదెంత?"

"రెండు నెలలు!" అబ్బా! రుక్మిణమ్మగారికి మా పక్కాంగా రెండునెలలు పుట్టాయన్నమాట!

"ఆర్నెల్ల క్రితం మా తమ్ముడొచ్చాడు మీకు జ్ఞాపకం వుందా?"

"ఉందీ!"

"మా తమ్ముడు మనకెంత ఇవ్వాలి?"

"మూట... లై!"

"మొత్తం ఎంతయింది?"

"నీ కేమైనా మతిగాని పోయిందేమిటి విశాలా! రుక్మిణమ్మగారికి అద్దెకింద నెలనెలా యిచ్చిన డబ్బూ, మీ తమ్ముడు నాలుగేళ్ళ బట్టీ ఇదుగో ఇస్తా నదుగో ఇస్తానని తిప్పుతున్న సొమ్మూ మొత్తమేమిటే?" అని యిటు తిరిగాను.

విశాలి నావేపు తిరిగి ఒక్క క్షణం చూపు కలిపి, మా మధ్య వున్న దిండు మొహానికి అడ్డం పెట్టుకుని అల్లరిగా నవ్వుతూ "అవునండీ. రెండూ మొత్తం చేసేను" అంది.

"అంటే?"

"చెప్పుకోండి."

"నెలనెలా ఇంటావిడకి అద్దె యివ్వడం లేదుటే?"

"మీ రిచ్చిందే, నేను పుచ్చుకున్నాను."

"మీ తమ్ముడు ఆ డబ్బు నీ చేతికి ఇచ్చేసేడు కాదూ?"

"ఆఁ!"

"అదీ ఇదీ కలిపి నువ్వు బంగారం కాని కొన్లేదు గదా!"

"…. …. …. …."

"మాట్లాడవేమే?"

"…. …."

దిండు అడ్డం తీశాను. మొహంమీద రెండు చేతులూ కప్పుకుని దొంగచూపు చూస్తోంది.... "మీరు .... .... కొనుక్కోమన్నారు కదండీ?"

"నేనా?"

"ఇప్పుడు కాదులెండి. మనం కాకినాడలో ఉన్నప్పుడు మా అమ్మ మనింటికొస్తే"—అత్తగారు అడిగింది; ఏమయ్యా ఇలా డబ్బు బ్యాంకిలో వేసే బదులు ముచ్చటకేనా ఒకటో రెండో వస్తువులు చేయించరాదటయ్యా అని. "మిగుల్చుకుని దాచుకొని కొనుక్కోమనండి. నే వద్దన్నానా!" అనో యేదో, అప్పటి కెయ్యది ప్రస్తుతమో చెప్పినట్టున్నాను.

నేను మంచమ్మీద లేచి కూర్చున్నాను. "అంచేత? నువ్వు నా కళ్ళుగప్పి బంగారం కొంటావా! ఎంత తెగింపు! మీ తమ్ముడిచ్చింది తీసుకుని ఎలాగో వాడి నోరు మూశావు బాగానే ఉంది. కాని ఇంటావిడకి ప్రతి నెలా నేనే స్వయంగా నా చేత్తో ఇస్తున్నానే! అదెలా తీసుకుంటున్నావే!"

"మీరే అంటారు కదండీ. ఇష్టం ఉంటే మార్గం వుంటుందని!"

"ఔనాను!" అన్నాను గట్టిగా. "వస్తువులు చేయించుకోమన్నానే అనుకో. దేశంలో నలుగురూ ఎలా చేస్తున్నారో చూసుకుని నువ్వు పధ్నాలుగు క్యారెట్ల వస్తువులు చేయించుకోవలసింది!"

"ఇంకా నయం! ఇత్తడివో, గిల్టువో పెట్టుకోమన్నారు కాదు."

"గిల్టువీ, పధ్నాలుగు క్యారెట్లవీ ఒకటేనా ఏమిటి! ఎందుకు అడ్డదిడ్డంగా మాట్లాడతావు?"

"ఇంకా ఆ మాటకొస్తే గిల్టువే నయం! ఈ పధ్నాలుగు క్యారెట్ల వస్తువులు పెట్టుకుంటే వొళ్ళంతా మంటలుట! మొన్న నా కావిడ చూపించింది: పాపం, మెడమీదా గుండెలమీదా ఎర్రెర్రగా పెద్ద పెద్ద మచ్చలు పడ్డాయి.... ఒకటే దురదలుట. ఆ మచ్చలు పడ్డ చోటల్లాను. అదంతా రాగి కలపడం వల్లేసుట!"



"ఇలాంటి కాశీమజిలీ కథలు నా దగ్గర చెప్పకు ...సరే. జరిగిందేదో జరిగింది. రేపు పొద్దుటే లేచి ఆ వస్తువులు మర్యాదగా నా కప్పచెప్పు....నాకు విరుద్ధంగా మవ్వు చేసిందంతా ఎలాగో సహిస్తుందాం గాని, చట్టానికి విరుద్ధంగా నువ్వు చేసిందాన్ని క్షమించడానికి నాకు హక్కు లేదు. ఆ ఇరవై రెండు కాసుల బంగారం స్టేట్ బ్యాంకి ద్వారా గవర్నమెంటు పరం చెయ్యవలసిందేను."

ఎంత ప్లాను ! రుక్మిణమ్మ గారి డబ్బు తరవాత ఎప్పుడో నెల కింతా అని ఇచ్చేటట్టు ఒప్పుందమట. మొత్తం పద్దు మూడు వందలు. నెలకి ఇరవయ్యో పాతికో యిమ్మందిట. నాకు తెలిసిపోయిన తర్వాత ఎంత ఇవ్వాలో, ఎలా ఇవ్వాలో నేనే చూసుకుంటానని ధైర్యమట.... అందుకని ఆవిడకి నమ్మకం ఉండడానికి వీలుగా, మేం ఆ అప్పు తీరేదాకా ఈ ఇంట్లో ఉండాలిట. పైగా, మాకు ఆ మాత్రం సాయం చేసినందుకు తనకి ఈ మాత్రం సాయం చెయ్యరా అని. మేం వెళ్ళిపోతే ఇంటికి మళ్ళీ ఎలాంటి వాళ్ళొస్తారో - అద్దె తిన్నగా ఇస్తారో ఇవ్వరో, రాత్రి పగలు ఎలాంటి ఎలాంటి మనుషులు ఎలాంటెలాంటి పేచీలు చేస్తారో-ఇలా భయపడి చాలా ఇదైపోయిందిట_

"ఆల్ రైట్. ఆవిడ అప్పు రేపే బ్యాంకులోంచి డ్రా చేసి తెచ్చి మొహాన కొట్టాను. వడ్డీ కూడా కావాలంటే ఇద్దాం. కాని రెండు షరతులు. ఒకటి : ఇలాంటి ఇంట్లో మనం ఒక్క రోజు కూడా ఉండడానికి మాత్రం వీల్లేదు. రెండు : చట్టానికి వ్యతిరేకంగా నా కస్టడీలో, అంటే నా దగ్గిర ఇరవై రెండు కేట్ల బంగారం ఉండడానికి ఆసలే వీల్లేదు. రేపే పబ్లిక్‌గా స్టేట్ బ్యాంక్‌లో...."

విశాలి హఠాత్తుగా మంచం దిగింది. "ఏమిటండీ. మీ చట్టాలూ మీ రూల్సూ; నా కర్థం కాలేదు. నేనే నేరం చేశానో ఏ చట్టానికీ వెరవను. మీకు విరుద్ధంగా చేసిందే మీరు క్షమించేనన్నారు. అదే చాలు. నేను మీకు జవాబులిగా ఇచ్చాను... ఇకి వేవెందుకు జడుస్తాను !...." అని పెట్టె తెరిచి, తక్షణం నెక్లెసూ, గాజులూ తగిలించేసుకుంది. "మీరు ఒప్పుకున్నారు గనక ఈ క్షణంనించీ ఇవి నావి. ఒంటి మీదున్న బంగారం తీసేసుకోమని ఏ చట్టంలో వుందో ఆ చట్టం చేసినవాణ్ణి రమ్మనండి !" అంది; కేంద్రకం ఓపార్టీ అయిపోయినట్టూ తనకో అదనుగా నేను గోల్డ్ కంట్రోల్ యాక్టుని అతిక్రమించడానికి సిద్ధపడిని తనకి తెలిసిపోయినట్టూనూ.

పొద్దుట కాఫీతాగాక, కాసేపు ద్వైధీభావములో పడ్డాను. చట్టానికి వ్యతిరేకంగా ఈ నగలు నా ఇంట్లో వుండడం భారత పౌరుడిగా నా బాధ్యత నేను సరిగ్గా నిర్వర్తించలేదనడానికి ఒక ఉదాహరణ. అయితే 'ఒంటిమీదున్న బంగారం తీసుకోమని ఏ చట్టంలో వుందో, ఆ చట్టం చేసినవాణ్ణి రమ్మనండి' అనే సవాలు కూడా బలంగా ఉన్నట్టుంది. కొన్ని రకాల చీదరలు. వాటిని ఒదుల్చుకో అని ప్రయత్నించి ఫలితాలు అనుభవించేకంటె ఆ చీదరనే భరించడం సుఖం. చివరికి ఒక నిశ్చయానికి త్వరగానే వచ్చాను. ఆ వస్తువులు తీసుకెళ్ళి స్టేట్ బ్యాంక్ ఏజెంటు నడగాలి, అవి ఎలా, ఎవరికి, ఎక్కడ ఒప్పగిస్తే నేరం తప్పుతుందో అసలు పద్ధతిమిటో....! విశాలకోసం చూశాను. ఏదో మంత్రాంగం కోసం పక్క వాటాలో కెళ్ళినట్టుంది, కేకేశాను.

గలగల్లాడుతూ వచ్చింది విశాల. మొహం కలకల్లాడుతోంది. ఒళ్ళంతా మిలమిల్లాడుతోంది సంతోషం రెండు రెట్లయినట్టుంది. కారణ మేమిటో !

"పాపం, ఆడప్రాణం గనక. ఆడవాళ్ళ కష్టసుఖాలు గుర్తించుకుంది. మహాసీయురాలు !" అని చేతిలో వార్తాపత్రిక నా చేతికిచ్చి, రెండు చేతులూ నడుముకి రెండు వేపులా మడిచి పెట్టుకుని "ఇప్పు డేమంటారు" అన్న ప్రశ్న, కనుబొమ ఎగరేస్తూ అడక్కుండా అడిగింది.

పేపరు తెరిచాను."ఇరవై రెండు క్యారట్ల బంగారంతో నగలతయారీకిప్రధానిఅనుమతి"

కాసేపు గోల్డ్‌కంట్రోలు యాక్టు సంస్మరణార్థం మౌనం వహించాను.

బజారు కెళ్ళబోతూ గుమ్మం దాటేను. "బజార్లో క్యారట్లు దొరుకుతే తీసుకురండి. మాంచి ఇరవై రెండు క్యారట్ల హల్వా చేసి పెడతాను. తిందురుగాని !" అని కేకేసినట్టయింది విశాలి.

★★★